కాంగ్రెస్‌కు నై.. కాసానికి జై

బీసీలపై వివక్షత చూపుతున్న కాంగ్రెస్ నేతలను నమ్మేది లేదు

బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కే తమ మద్దతు అంటున్న బీసీ నేతలు

కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బీసీలు అధోగతి పాలవ్వడం ఖాయమని బీసీ సంఘాలు హెచ్చరిస్తున్నాయి. కాంగ్రెస్ హయాంలో బీసీలపై కొనసాగిన వివక్షతను ఈ సందర్భంగా బీసీ నేతలు గుర్తు చేస్తున్నారు. ఎన్నికల్లో ఓటు బ్యాంకుగా మారడం తప్పితే.. రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సాకుతో కాంగ్రెస్ నేతలు తమ అహంకారపూరిత మాటలతో బీసీల ఐక్యతను దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కులహంకారంతో మాట్లాడుతున్న నేతలకు వత్తాసు పలికితే రాబోయే రోజుల్లో బీసీ వర్గాలకు ఎదురయ్యే పరిస్థితులు ఇప్పుడే కండ్ల ముందర కదలాడుతున్నాయని ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో బీసీల సత్తా చూపిద్దామని పిలుపునిస్తున్నారు. బీసీల ఐక్యతకు కృషి చేస్తున్న బీసీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు బీసీలంతా మద్దతుగా నిలిచి గెలిపించుకుంటే బీసీలోని అన్ని కులాలకు సముచిత న్యాయం జరుగుతుందని పేర్కొంటున్నారు. **- రంగారెడ్డి, ఏప్రిల్ 23 (నమస్తే తెలంగాణ)**

బీసీ నేత గెలుపునకు కృషి చేయాలి

చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తాం. కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి బీసీల సత్తా చాటుతాం. ఎన్నికల సమయంలో బీసీలను పావులుగా వాడుకొని అధికారం దక్కించుకుంటున్న నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెబుతాం. అందుకు ప్రతి బీసీ బిడ్డ ఓ సైనికుడై బీసీ నాయకుడి గెలుపునకు కృషి చేయాలి.

-వెంకటేశ్ ముదిరాజ్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్

అహంకారులకు ఓటుతో బుద్ధి చెప్పాలి

బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బీసీలకు తగు న్యాయం చేసేందుకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు అధికంగా సీట్లు కేటాయించడం సంతోషంగా ఉన్నది. అగ్రకులాల నేతలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు. అహంకారంతో మాట్లాడే నాయకులకు ఓట్లతో బుద్ధి చెప్పాలి. బీసీలు ఐక్యతను చాటి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి.

- రాజు, నారాయణదాస్‌గూడ గ్రామం, చేవెళ్ల మండలం

బీసీలకు అండగా నిలువాలి..

చేవెళ్ల పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న బీసీ నాయకుడు కాసాని జానేశ్వర్ ముదిరాజ్‌కు బీసీలందరూ మద్దతు తెలుపాలి. బీసీ అభ్యర్థిని గెలిపిస్తే పార్లమెంట్‌లో తమ సమస్యలు పరిష్కారమవుతాయి. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి రెండుసార్లు రెడ్డీలకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే పార్టీలు మారారు. అలాంటి వ్యక్తులు మళ్లీ పోటీ చేస్తున్నారు. వారికి ఓటు ద్వారా బీసీలు బుద్ధి చెప్పాలి.

- ఆనేగౌని సంధ్యాదామోదర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ, కందుకూరు

కాసాని విజయం ఖాయం..

పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై గులాబీ జెండాను ఎగురవేస్తాం. బీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ ఎంపీ టికెట్ ఇచ్చి గెలిపిస్తే పార్టీలు మారారు. రంజిత్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డిలను నమ్మి మోసపోవద్దు. కాసాని జానేశ్వర్ గెలుపు ఖాయం. కాంగ్రెస్, బీజేపీ నేతలు బీఆర్ఎస్ పార్టీపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో బీజేపీ ప్రజలను మోసం చేసింది. ఇంటింటికీ తిరిగి బీసీ నేత కాసాని విజయం కోసం కృషి చేస్తాం.

- సామ ప్రకాశ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, కందుకూరు

బీసీల ఓట్లే అధికం ..

బడుగు బలహీన వర్గాలను అణగదొక్కేందుకు కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాల్సిన సమయం వచ్చింది. ఎన్నికల్లో వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు అండగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉన్నది. కేసీఆర్ బీసీ వర్గానికి చెందిన కాసానికి చేవెళ్ల ఎంపీ టికెట్ ఇచ్చి గౌరవించారు. కాంగ్రెస్ వక్రబుద్ధికి గుణపాఠం చెప్పాలి. బీసీల ఓట్లే అధికంగా ఉన్నాయి.

- అనిల్, బురాన్‌పల్లి, వికారాబాద్

బీసీలం మరింత బలపడుతాం ..

జనాభాలో బీసీల శాతం ఎక్కువగా ఉన్నా బీసీలకు సరైన న్యాయం జరుగడంలేదు. చేవెళ్ల గడ్డపై బీసీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటే బీసీలం మరింత బలపడుతాం. ఎన్నో ఏండ్లుగా బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తూ తక్కువ శాతం జనాభా ఉన్నవారు రాజ్యాధికారం చేపడుతున్నారు. ఈసారి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని బీసీల సత్తా చాటుదాం.

- అనిల్, వికారాబాద్

బీసీల గళం వినిపించాలి

బీసీల గళం పార్లమెంటులో వినిపించేందుకు ఒక మంచి అవకాశం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కల్పించారు. చేవెళ్ల పార్లమెంటు జనరల్ స్థానంలో బడుగు వర్గాల గొంతుకగా, బీసీ కులాలన్నింటినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చిన కాసాని జ్ఞానేశ్వర్‌ను బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం సంతోషకరం. పార్లమెంటు పరిధిలోని మెజార్టీ బీసీ ఓటర్లు అభ్యర్థికి మద్దతు ప్రకటించాలి.

- పి.మాణిక్యం, మాజీ ఎంపీటీసీ, మిట్టకోడూర్, పరిగి మండలం

బీసీలు ఐక్యతను చాటాలి..

బీసీలంతా ఐకమత్యంతో ముందడుగు వేసి భవిష్యత్‌లో రాజకీయంగా రాణించాలి. మరింత ఐక్యతను చాటి పార్టీలకతీతంగా వెనుకబడిన వర్గాల అభ్యర్థులను బలపరచాలి. చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని బీసీ బిడ్డ కాసానికి బీఆర్ఎస్ ఇవ్వడం హర్షణీయం. ఇతర ఏ పార్టీలూ ఈ వర్గాన్ని గుర్తించలేదు. ఎన్నికల్లో బీసీలంతా బీసీ సామాజిక వర్గానికి చెందిన కాసానిని అధిక మెజార్టీతో గెలిపించుకుని సత్తా చాటుదాం.

- జిల్లా గణేశ్, పద్మాశాలీ సంఘం నేత

తగిన గుణపాఠం చెప్పాలి

బీసీలంతా ఐక్యంగా ఉండి పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటాలి. బీసీలను హేళనగా మాట్లాడుతున్న వారికి తగు గుణపాఠం నేర్పాలి. రాజకీయాల్లో రాణించాలంటే బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికి అండగా నిలువాలి. బీసీల ఐక్యతపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న ప్రకటనలకు దీటుగా సమాధానం చెప్పాలి.

- ఎల్లం నాయుడు

బీసీల సత్తా చాటుదాం..

బీసీల ఓట్లను తమ నాయకుడికే వేసి బీసీల సత్తా చాటుదాం. బీసీలను తక్కువ చేసి మాట్లాడుతున్న వారికి ఓటుతో బుద్ధి చెబుతాం. బీసీలను గుర్తించి చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థిగా బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు టికెట్ ఇవ్వడం చాలా సంతోషం. బీసీలకు బీఆర్ఎస్ నేత కేసీఆర్ రాజకీయాల్లో సముచితస్థానం కల్పించారు. బీసీలందరం ఏకమై బీసీ నాయకుడిని గెలిపించుకుందాం.

- అశోక్‌గౌడ్, పెద్దేముల్ గ్రామం

భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం..

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీ సామాజిక వర్గానికి ఎంపీ టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు పెద్దపీట వేశారు. కాసానిని గెలిపిస్తే సామాజికంగా బీసీలకు న్యాయం జరుగుతుంది. బీసీ నాయకుడు కాసానికి ఓటు వేసి గెలిపించుకోవాలి.

- ఎడ్ల రామచంద్రి, పెద్దేముల్ గ్రామం

కలిసికట్టుగా బీసీ నేతను గెలిపించాలి..

వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి టిక్కెట్‌ను బీసీ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు కేటాయించింది. ఇన్నాళ్లు అగ్రవర్గాలకు చెందిన నాయకుల గెలుపు కోసం బీసీ నేతలే అహర్నిశలు శ్రమించారు. ఇప్పుడు అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా బీసీ నాయకుడిని చేవెళ్ల గడ్డ నుంచి ఎంపీగా గెలిపించుకోవాలి. ప్రత్యేకంగా బీసీ నేతలు రాజకీయాలను పక్కనబెట్టి విజయమే లక్ష్యంగా పనిచేయాలి. ఐక్యతను చాటి విమర్శకులకు బుద్ధి చెప్పాలి.

- అంతారం నరేశ్‌కుమార్, అధ్యక్షుడు, బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ

కుల అహంకారంతో బీసీల్లో చిచ్చులు..

బడుగు బలహీనవర్గాలకు వచ్చిన అవకాశాలన్నీ గెలుపు దిశగా సాధించేందుకు ఐక్యతగా ముందుకు సాగాలి. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మోహన్‌రెడ్డి లాంటి నాయకులు చాలా గ్రామాల్లో తమ కుల అహంకారంతో బీసీల్లో చిచ్చులు రేపుతూ ఓట్ల రాజకీయాలు చేస్తుండ్రు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలోని పల్లెల్లో అగ్రవర్గీయులు కులాల మధ్య గొడవలు సృష్టించి ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు యత్నిస్తుండ్రు. ఇప్పుడు బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఓటువేసి గెలిపించుకొని తమ బలాన్ని నిరూపించుకోవాలి.

- కుమార్, మణికొండ

బీసీలతోనే అన్ని వర్గాల సంక్షేమం..

పార్లమెంటు ఎన్నికల్లో బీసీలందరూ ఒకే వేదికగా నిలువాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా బీసీల ఐక్యతపై కొందరు అసత్య ఆరోపణలతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. బీసీలు పార్లమెంటులో అడుగుపెడితే మరింత అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం సాధ్యం. ప్రతిఒక్కరూ కంకణబద్ధులై పనిచేసి కాసాని జ్ఞానేశ్వర్ విజయానికి కృషి చేయాలి.

- ఆర్.శ్రీశైలం, పరిగి మండల బీసీ యువత ఉపాధ్యక్షుడు

రాగిడిని భారీ మెజార్టీతో గెలిపించాలి

సూరారం డివిజన్ నెహ్రూనగర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తదితరులు

జగద్గిరిగుట్ట సంజయ్‌పురి కాలనీ జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ జగన్ తదితరులు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్/కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట/కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 23: ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం గాజుల రామారం సర్కిల్, సూరారం డివిజన్ నెహ్రూనగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఓట్ల కోసం రాజకీయాలు చేసే బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకవైపు అయితే.. ప్రజా సంక్షేమం కోసం రాజకీయాలకతీతంగా ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకుందామన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్‌తోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

❖ జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి సంజయ్‌పురి కాలనీ, జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఎంఎన్ రెడ్డినగర్ ఫేజ్-1, 2, 3, 4 వెంకటేశ్వర కాలనీ ఈస్ట్, వెస్ట్ ప్రాంతాల్లో జరిగిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ జగన్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రుద్రఅశోక్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

❖ మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా నిజాంపేట్‌లోని పలు పార్కుల వద్ద నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పలువురు కార్పొరేటర్‌లతో కలిసి మార్నింగ్ వాకర్స్‌తోపాటు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రగతినగర్‌లోని 6, 25వ డివిజన్‌లో ఎన్టీఆర్‌నగర్ పార్కులో కార్పొరేటర్లు పైడి మాధవి, సుజాత, రాఘవేంద్రరావు, బాలాజీ నాయక్ పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవికాంత్, మహిళా విభాగం అధ్యక్షురాలు అర్పిత ప్రకాశ్, నాయకులు, మహిళా నాయకులు, మార్నింగ్ వాకర్స్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

❖ మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి భారీ మెజార్టీని అందించాలని కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కార్పొరేటర్ సమావేశమై... ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమలంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ నేతలు బొట్టు విష్ణు, సంతోష్‌యాదవ్, తదితరులు ఉన్నారు.

❖ పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని బాలానగర్ ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మంగళవారం మల్లికార్జునకాలనీలోని ఆయన కార్యాలయంలో డివిజన్ ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం మైనార్టీ నాయకులు సయ్యద్ ఎజాజ్, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్‌కు తరలిరండి..

మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి బుధవారం నామినేషన్ వేయనున్నారని, ఈ సందర్భంగా జరిగే మహార్యాలీలో పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు. తూంకుంటలోని దొంగలమైసమ్మ ఆలయం వద్ద నుంచి జరిగే నామినేషన్ ర్యాలీలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారని, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్‌కు తరలిరండి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 23 : మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ ఘట్టానికి బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొనడం జరుతుందన్నారు.

కాసాని నామినేషన్‌కు తరలిన గాంధీ సేన

చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ దాఖలుకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తన నివాసం నుంచి కార్పొరేటర్లు హమీద్ పటేల్, రాగం నాగేందర్‌యాదవ్, జూపల్లి సత్యనారాయణ, నార్నె శ్రీనివాస్‌రావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సింధు ఆదర్శ్‌రెడ్డి, రోజాదేవిరంగారావు, మంజుల రఘునాథ్‌రెడ్డి, చందానగర్ డివిజన్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రఘునాథరెడ్డి పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీగా రాజేంద్రనగర్‌కు తరలివెళ్లారు. అనంతరం పార్టీ నేత, మాజీ మంత్రి కేటీఆర్ నిర్వహించిన రోడ్‌షోలో సహచర ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ, నియోజకవర్గంలోని ఆయా డివిజన్ల అధ్యక్షులు, గౌరవాధ్యక్షులు పాల్గొన్నారు.

– కొండాపూర్/మియాపూర్, ఏప్రిల్ 23

అప్పుల బాధతో యానిమేషన్ రచయిత ఆత్మహత్య

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 23: అప్పుల బాధతో మూవీ యానిమేషన్ కథ రచయిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. మణికొండ పంచవటికాలనీ విక్రమ్ హైట్స్‌లో నివసించే మూవీ యానిమేషన్ స్టోరీ రైటర్ దాసరి లలిత సాయి ప్రశాంత్(45) పెండ్లికాకపోవడంతో ఒంటరిగా నివసిస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం నుంచి సాయిప్రశాంత్ ఫోన్ లిఫ్ట్ చేయలేదు. దీంతో అతడి బంధువులు సాయంత్రం అక్కడి వాచ్‌మన్‌ను సంప్రదించారు. కాగా, సాయిప్రశాంత్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలియడంతో రాయదుర్గం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కొంతకాలంగా సాయిప్రశాంత్ అప్పుల బాధతో ఇబ్బంది పడుతున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని, విచారణలో పూర్తి వివరాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గ్లోబల్ వార్మింగ్‌పై అవగాహన ర్యాలీ

గ్లోబల్ వార్మింగ్‌తో ఎదురయ్యే అనర్థాలను వివరిస్తూ మంగళవారం కొండాపూర్‌లోని సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రచయిత, స్కూల్స్ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు.కాలుష్యం, నీటి కొరత, అధిక మోతాదులో ప్లాస్టిక్ వినియోగం ద్వారా ఏర్పడుతున్న గ్లోబల్ వార్మింగ్‌తో భవిష్యత్తులో తీవ్ర అనర్థాలు ఎదురవుతాయని, వాటిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులు ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కొండాపూర్, రాఘవేంద్రకాలనీ, హఫీజ్‌పేట్‌లలో ర్యాలీని నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **– కొండాపూర్, ఏప్రిల్ 23**

అనధికార వాటర్‌ప్లాంట్లు మూసివేత

జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 23:జనావాసాల మధ్య కొనసాగుతున్న అనధికార వాటర్‌ప్లాంట్లను రెవెన్యూ అధికారులు మూసివేయించారు. జగద్గిరిగుట్ట మఖ్దూంనగర్ భగత్‌సింగ్‌మార్గ్‌వీధిలో కొన్నేండ్లుగా నీటివ్యాపారం సాగుతున్నది. వేసవిలోనూ యధేచ్ఛగా కొనసాగుతుండటంతో సమీపంలోని బోర్లు ఎండిపోయే పరిస్థితి నెలకొన్నది. దీంతో ఇటీవల స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. బోర్ల నుంచి నీటిని తీసుకుని క్యాన్లు, చిన్న ట్యాంకులతో అమ్ముకుంటున్నారు. ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ జగన్ దృష్టికి తీసుకువెళ్లి పరిస్థితి వివరించారు. దీంతో మంగళవారం రెవెన్యూ సిబ్బంది 3 వాటర్ ప్లాంట్లను మూసివేయించారు.

వెల్డింగ్ చేస్తుండగా ప్రైవేటు బస్సు దగ్ధం

దుండిగల్, ఏప్రిల్23:ప్రైవేట్ బస్సుకు వెల్డింగ్ చేస్తున్నండగా ఒక్కసారిగా మంటలు చెలరేగి తగులబడిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని చెట్లపోతారానికి చెందిన సయ్యద్‌అలీ ఓ ప్రైవేట్ స్కూల్‌కు బస్సును కొనుగోలు చేశాడు. దానికి మరమ్మతులు చేసేందుకు దుండిగల్ బహదూర్‌పల్లి బహిరంగ ప్రదేశంలో మెకానిక్ ఖజీర్ వద్దకు తీసుకెళ్లాడు. బస్సుకు వెల్డింగ్ పని చేస్తుండగా.. ప్రమాదవశత్తు నిప్పులు చెలరేగి మంటలంటుకొని బస్సు దగ్ధమైంది. కాగా, పక్కనే ఉన్న డీసీఎం పాక్షికంగా దగ్ధమైనట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విజయనగర్‌కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక మంగళవారం జరిగింది. సంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా మురళీతకృష్ణమోహన్, లింగారెడ్డి, రఘుపతిరావు, ప్రధాన కార్యదర్శిగా స్వరూప, నిర్వహక కార్యదర్శిగా హన్మంతరావు, కోశాధికారిగా శ్రీనివాస్‌రావు, సంయుక్త కార్యదర్శిగా చంద్రశేఖర్, శ్రీధర్, కిశోర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్‌రెడ్డి, చిన్న కొండయ్య, హన్మంతరావు, శ్రీధర్, శ్యామలరావు, వినోద్, రామకోటేశ్వర్‌రావు, లావణ్య, గోపాల్ ఎన్నికయ్యారు.

– మియాపూర్, ఏప్రిల్ 23

కూకట్‌పల్లిలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, తూము శ్రావణ్‌కుమార్, భక్తులు

రంగారెడ్డినగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డి నగర్‌లో జరిగిన హనుమాన్ జయంతికి హాజరైన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, కార్పొరేటర్ బి.విజయశేఖర్‌గౌడ్

ఘనంగా హనుమాన్ జయంతి

శేరిలింగంపల్లి/బాలానగర్/కుత్బుల్లాపూర్/అల్లాపూర్/కేపీహెచ్‌బీకాలనీ/మూసాపేట/మాదాపూర్/మియాపూర్, ఏప్రిల్ 23: హనుమాన్ జయంతిని మంగళవారం శేరిలింగంపల్లి, బాలానగర్, కుత్బుల్లాపూర్, అల్లాపూర్, కేపీహెచ్‌బీకాలనీ, మూసాపేట, మాదాపూర్, మియాపూర్ ప్రాంతాల్లో హనుమాన్ దేవాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో హనుమాన్ దేవాలయంలో, సాయిబాబా ఆలయ ఆవరణలో పులిహోర్, అన్నదానం, పానకం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో హనుమాన్ శోభాయాత్రలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మిస్ వరల్డ్ నమ్రత సందడి

కుత్బుల్లాపూర్ డివిజన్ వాజ్‌పేయ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం జరిగిన ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో మిస్ వరల్డ్ టూరిజం–2023 జి.నమ్రత ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో సందడి చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదరికంలో పుట్టామని ఎవరూ బాధపడరాదని, ప్రతిఒక్కరు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తే పేదరికాన్ని జయించేందుకు ఆస్కారం ఉంటుందని, తన జీవిత అనుభవాలను పిల్లలతో పంచుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలతోపాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23

కార్మికులకు అండగా ఉంటా

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 23 :పారిశ్రామిక వాడలో పనిచేసే కార్మికులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. నగరంలోని బొల్లారం పారిశ్రామిక వాడలో రెడీమిక్స్ లారీ కాంట్రాక్టర్ సురేందర్‌రెడ్డి వద్ద కుల్దీప్, సంజయ్ కుమార్ ఇద్దరు కొన్నేండ్లుగా లారీ డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. అనివార్య కారణాలతో వారిద్దరూ పని మానేశారు. కాగా, వారిద్దరికి సంబంధించిన రెండు నెలల జీతం ఇవ్వకుండా కాంట్రాక్టర్ ఇబ్బంది పెట్టగా.. బాధితులు రవిసింగ్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు రవిసింగ్ వెంటనే కాంట్రాక్టర్‌తో మాట్లాడి వారిద్దరి రావాల్సిన రూ.50వేల జీతం డబ్బులను ఇప్పించాడు. అనంతరం బాధితులు రవిసింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్ తదితరులు ఉన్నారు.

కార్పొరేట్ కళాశాలలు

ఫీజులు నియంత్రించాలి: ఏబీవీపీ

మాదాపూర్, ఏప్రిల్ 23: అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ కళాశాలలపై ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ఏబీవీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు నిఖిల్ అన్నారు. మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద మంగళవారం కార్పొరేట్ కళాశాలలు ఫీజుల పేరుతో ఇష్టారాజ్యంగా వసూలు చేయడంతో ఫీజులను నియంత్రించాలంటూ ఏబీవీపీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ కళాశాలలపై ఇంటర్‌బోర్డుకు నియంత్రణలేదని, ఒకే బ్రాండ్ పేరుతో అనేక కళాశాలలు నిర్వహిస్తున్నారని, అనుమతులు లేకుండా కళాశాలలు నడిపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అలాంటి కళాశాల గుర్తింపు రద్దు చేయాలన్నారు. వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పొరేట్ కళాశాలలు వివిధ పేర్లతో అక్రమంగా లక్షల ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

విస్తృతంగా పోలీసుల తనిఖీలు

మూసాపేట,ఏప్రిల్23:లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కూకట్‌పల్లి పోలీసులు, బాలానగర్ ఎస్‌వోటీ పోలీసులు సంయుక్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మంగళవారం మూసాపేట గూడ్స్‌షెడ్ రోడ్డులో తనిఖీలు నిర్వహిస్తుండగా..బెల్టుషాపు నిర్వాహకుడు తులసిరామ్ (50) వద్ద 24 మద్యం సీసాలు, 10 బీర్లు, కూకట్‌పల్లి బాగ్ అమీర్‌కు చెందిన మధుసూదన్‌గౌడ్ వద్ద 46 లీటర్ల కల్లు సీసాలు స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అదేవిధంగా కూకట్‌పల్లి వైజంక్షన్‌లో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఓ వ్యక్తి రూ.లక్ష 5వేల నగదును తీసుకెళ్తుండగా సీజ్‌చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు.

ముగిసిన టెక్నికల్ ఫెస్ట్

ప్రదర్శనలు తిలకిస్తున్న అధ్యాపకులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 23 : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన టెక్నికల్ ఫెస్ట్ సందడిగా సాగింది. మంగళవారం ఆయా విభాగాల్లో విద్యార్థులు రూపొందించిన విజ్ఞాన ప్రదర్శనలను కళాశాల ప్రిన్సిపాల్ జి.వెంకటనర్సింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు అంతర్గతంగా దాగిఉన్న విజ్ఞాన ప్రతిభను ప్రదర్శించడానికి టెక్నికల్ ఫెస్ట్ చక్కని వేదికగా మారిందన్నారు. విద్యార్థులు మరిన్ని నైపుణ్యాలను పెంపొందించుకుని..సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలన్నారు. అలాగే ఆయా విభాగాల సెమినార్ హాల్‌లో పేపర్ ప్రజెంటేషన్ ఫలితాలను వెల్లడించారు. ఈ వేడుకల్లో సివిల్ సర్వీసెస్‌లో 554 ర్యాంకు సాధించిన పూర్వ విద్యార్థి కొయ్యడ ప్రణయ్‌కుమార్‌ను సన్మానించి అభినందనలు తెలిపారు. ముగింపు వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన Avidi Rohinikumar మీ పై అనగా SARA Furniture, Shop No. 201, Shabir Hills colony, R.J.R. Nagar, Gachibowli, Hyderabad, Telangana-500032. 1వ జిల్లా వినియోగదారుల కమిషన్ కోర్టు, విశాఖపట్నంలో మీ పై CC నంబర్-349/2023 వేసియున్నారు. తదుపరి కోర్టు వారు నోటీసు పంపియున్నారు కానీ మీరు వాయిదాకు హాజరు కాలేదు. అందునిమిత్తం కోర్టు వారు ఆదేశం వేసియున్నారు. వాయిదా తేది: 07.05.2024 రావలెను.

సం/- **BVRM Benarjee,** Advocate for complainant, Vizag Bar Association. Cell: 9014327233